ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

కోటపల్లి, అక్టోబర్ 2 : మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన చిన్నారి బడిగ స్వప్న ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న చెన్నూర్‌లోని యూనివర్సల్ ఫ్రెండ్స్ గణేశ్ మండలి నిర్వాహకులు తమవంతుగా రూ.10వేలు సోమవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా స్కూటీ లక్కీ డ్రా నిర్వహించగా, అందులో కొంత డబ్బులు మిగలగా, చిన్నారి కుటుంబానికి అందచేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

సర్పంచ్ తిరుపతిని పరామర్శిస్తున్న నాయకులు

భీమారం, అక్టోబర్ 2 : ఖాజీపల్లి సర్పంచ్ దాడి తిరుపతి తండ్రి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్త మారెడ్డి బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్ కుమార్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు వడ్ల కొండ కిష్ట య్య, ఆత్కూరి రాము, రవీందర్ రెడ్డి, కట్ట నాగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి మధునయ్య పాల్గొన్నారు.

బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి

కోటపల్లి, అక్టోబర్ 2 : గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ లావణ్య, తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బదిలీలు, ప్రమోషన్లలో ఆలస్యం అవుతుండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చేపట్టాలన్న డిమాండ్‌తో ఈనెల 4న నిర్వహించనున్న చలో సంక్షేమ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పాము కాటుతో ఒకరి మృతి

రామకృష్ణాపూర్, అక్టోబర్ 2: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని ఐదో వార్డు పరిధిలో గల శేషుపల్లికి చెందిన నంది వెంకటస్వామి (35) పాము కాటుతో మృతిచెందాడు. సెప్టెంబర్ 29వ తేదీ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో వెంకటస్వామిని పాము కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాల సర్కారు దవాఖానకు తరలించి చికిత్స అందించారు. అదే రోజు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటస్వామి ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. భార్య, కుమారుడు ఉన్నారు.

అవార్డు స్వీకరణ

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 2: జిల్లా వాసి అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావుకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వారి ప్రతిష్టాత్మక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్‌లెన్సీ అవార్డు వరించింది. కేరళలో ఆ రాష్ట్ర మంత్రి పీ.రాజీవ్ తిరుమల్‌రావుకు ఆదివారం శాలువా కప్పి, అవార్డును అందజేశారు. ఐజేయూ అధ్యక్షుడు వినోద్ కోహ్లీ , మాజీ ఎంపీ సెబాస్టియన్ పాల్, ఐజేయూ ప్రధాన కార్యదర్శి ఎస్ సభానాయకన్, కోశాధికారి నాత్మాల్ శర్మ, కేజేయూ అధ్యక్షుడు అనిల్ బి స్వాస్, ప్రధాన కార్యదర్శి కేసీ స్మిజన్, కోశాధికారి ఈపీ రా జీవ్, ఐజేయూ, దేశ కేజేయూ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న క్యాతనపల్లి మున్సిపల్ పాలకమండలి సభ్యులు

మందమర్రి : గాంధీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న కమిషనర్ రాజు సిబ్బంది

జైపూర్ : ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

గాంధీజీ బాటలో నడవాలి

- జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అజ్గర్ మోహియొద్దీన్
- ఊరూరా గాంధీ జయంతి

చెన్నూర్ : మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, కౌన్సిలర్లు

కోటపల్లి, అక్టోబర్ 2 : గాంధీజీ బాట సదా ఆచరణీయమని, ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అజ్గర్ మోహియొద్దీన్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింస బాటలోనే సీఎం కేసీఆర్ పయణించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. గాంధీజీ కలలను సాకారం చేసేందుకు తెలంగాణలో స్వచ్ఛ పల్లెలను చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అక్తర్ మోహియొద్దీన్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సీహెచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి అంద్రాజు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ రాగం స్వామి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

చెన్నూర్, అక్టోబర్ 2: పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, కౌన్సిలర్లు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ చౌక్‌లోని విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డాతో పాటు, పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జైపూర్ మండలంలో..

జైపూర్, అక్టోబర్ 2 : స్థానిక ఎంపీడీవో కార్యాలయంతో పాటు వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ గోదారి రమాదేవి, జడ్పీటీసీ మేడి సునిత, ఎంపీడీవో సత్యనారాయణతో పాటు ఇతర అధికారులు, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్యాతనపల్లి మున్సిపల్‌లో..

రామకృష్ణాపూర్, అక్టోబర్ 2: క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటనారాయణ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని శాంతి కోరుకుంటూ మంచి పనులు చేయాలని కోరారు. అలాగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పారిశుధ్య పనులను ప్రోత్సహించిన ముగ్గురికి శ్రమదాన్ ప్రశంసా పత్రాలను అందించారు. అలాగే క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి శేషుపల్లి రోడ్డు వరకు 200 మీటర్ల దూరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, గడ్డం సంపత్, పార్వతీవిజయ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం మండలకేంద్రంలో..

భీమారం, అక్టోబర్ 2 : మండలకేంద్రంలో ఎంపీడీవో, గ్రామ పంచాయతీ, బీఆర్ఎస్ కార్యాలయాల్లో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ మాట్లాడుతూ గాంధీ బాటలోనే సీఎం కేసీఆర్ నడుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సతీశ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్ కుమార్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఆత్కూరి రాము, కలగూర రమేశ్, ధరావత్ శంకర్ నాయక్, జాడి కుమార స్వామి, సర్పంచ్‌లు గద్దెరాంరెడ్డి పాల్గొన్నారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్ టౌన్, అక్టోబర్ 2 : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మంత్రి బాపు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్ రెడ్డి, జడ్పీటీసీ మోతె తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, అక్టోబర్ 2: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గద్దె రాజు సిబ్బందితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పలు రాజకీయ, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలోనూ నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్, పాతబస్టాండ్, అంగడీబజార్ తదితర ఏరియాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయా పార్టీలు, సంఘాల నాయకులు కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ గద్దె రాజు దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ రఘురాం, మున్సిపల్ డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బొల్లు శ్యాంబాబు, పబ్లిక్ హెల్త్ వర్కర్ మేకల నరేశ్, అవునూరి శంకర్, సంగి రాజలింగు, ఇరుముల చంద్రయ్య, లింగమూర్తి, ఆరెపెల్లి విజయ్, లింగంపల్లి రవి పాల్గొన్నారు.

కోటపల్లి : ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అజ్గర్ మోహియొద్దీన్, ఎంపీవో

భీమారం : పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్ : ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

దండేపల్లి, అక్టోబర్ 2 : సేవా కార్యక్రమాల్లో ముందుండాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ అనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని ఊట్ల గిరిజన గ్రామంలో ఆదివాసీ గిరిజనులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని పేదలు, మహిళలు, విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాదంశెట్టి మల్లికార్జున్, కుంచె కిషన్, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, మాజీ అధ్యక్షులు అన్నం సత్యనారాయణ, జాబు, సుగుణాకర్, నారాయణరావు తదితరులు ఉన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు